


ఏమి వాయ్! మై డియర్ షేక్స్పియర్ మా వెంకటేశంలా మొహం వేలవేసినావ్! కిషోర్ సాహూ మళ్ళీ నీమీాచ్చేయి జేసుకుంటా నంటున్నాడా? శాంతా రాము క్యాళిడోస్ మీాద మోజు విరిగి నీ వేపు తిరిగిందా! చందాల సంస్థలేవైనా నీపుస్తకాల్ని—"చదువూ సంధ్యా పసీపాటలేకుండా తిరుగుతున్న మావాడోడున్నాడు" గాడిచేత తర్జుమా వేయిస్తారా? అలాటిదేం ఉపద్రవం ఉన్నట్టు తోచదోయ్! మైనరు క్లాసిక్కులకి మంచిరోజులు కాపు తప్ప, నీలాటి మేజర్రకాని కేష్హీ ఆపదున్నట్టు

తోచదే. యూవన్నావూ! నేనా? దా మీనెత్ మీ? ఓ మై రిమార్కీడ్ ఆంట్! ఓ మైగాడ్! ఒట్టు. నే నలాటి ఉద్యమంలో లేనుస్మీ! కాపోతే ఒహటి. నాయొక్క ప్రజ్ఞపేల్చే మహాయిదిగూర్చి విన్న ప్రొడ్యూసర్లెవరేనా నాచేత నీ స్టోరీని పిక్చరు తీయించాలని దురాశపడుతున్నారేమో చాటుగా. నాకుమటుగు తెలీదు. ప్రమాణకపూర్తిగా చెబుతున్నాను. నేన్నీ జోలికి రానని అభయమిస్తున్నాను. మాట తప్పితే నిదభీషణశంఖము దేవదత్తమే. తెలుగు ఇడియంలే.

ఫ్రాంక్లీ స్పీకింగ్ – మైడియరెస్ట్ షేక్స్పియర్, నీ స్టోరీలు అవుడ్డేటయిపోయాయి. ఇప్పటివి వేరు. అవి, నీతి కథలు కావు. అవినీతి కథలు. మీవి మాకు పనికిరావు. పైగా అంత బ్రిలియంటువాట్ని జనం హరాయించుకో లేరుష. నాఅంత బ్రిలియంటువాణ్ణి భరాయించుకోనూ లేరుష. అందికే నేనిలాగఘోరిస్తున్నా. బిట్వీన్ యు అండ్ మీ మన్లో మనమాట. ఇక్కడ బ్రిలియన్సు పనికిరాదు. ఎందుకంటే స్టుడియోలో హైపవర్ ఫ్లడ్ లైట్లతో జనమంతా కలిసి జాగర్తగా లైటింగరేంజి చేస్తారుగదా. తీరా అంతా అయ్యాక నువ్వక్కడ నిలబడితే నీ బ్రిలియన్సు వల్ల ఎక్కడో గ్లేరు కొడుతుంది. అంతా చెడుతుంది. ఎవడ్రా ఇక్కడెవరో బ్రిలియంట్లు వెధవలున్నట్లున్నారు తన్ని తగిలేయం డంటారు.

లక్షల్తో వ్యాపారవాఁ మజాకావా. నా మటుకు నేను, నాలాగే ఎందరో డిప్ల్యూసర్లు వేసుకు నివురుగప్పుకు మరీ

నిప్పులా తిరుగుతున్నాం. ఇక్కడ ఎవడిమటుకు వాడు-ముఖ్యంగా డైరెక్టరుగాడు తన చిత్తం వచ్చినట్టు షయినయిపోతానంటే వల్లకాదు. ఆర్కెస్ట్రాలో వాయిద్యాల్లా, సెట్‌మీద లయిట్లలా డోసుమీరకుండా గడుపుకురావాలి. చూసేవాళ్లేనా అంతే. ఎగబడి పొగిడిందిగ్గాని, తెగిడిందిగ్గాని యంతమాత్రం వీల్లేదు. దిస్, మైడియర్ షేక్స్పియరు ఇన్ షార్ట్,-

అయ ఆయి. దయచేయండి రావుగారు. ఎన్నాళ్ళకెన్నాళ్ళకీ - షేక్స్పియరుగారూ మీ ర్తరవా తెప్పుడన్నా కనబడండి సావకాశంగా కబుర్లు చెప్పు-రండి. మీకోసవే: చూస్తున్నా సార్. మూడ్రోలాయి మీ స్క్రిప్టుమీదనే కూచుని అయిడియాలు పొదుగుతున్నా. ఏదీ దయలేదు. మీరేంచేస్తారెండి. అగ్నిహోత్రావధాన్లవారు డిస్ట్రిబ్యూషను తీసుకున్నారేగాని ఒక్క విడతకూడా డబ్బిచ్చినట్టులేదు. అంతేనా. నాకు తెలుసుగా. పదండి ఇద్దరం వెళ్దాం. వారికి నామీద గురి వుంది. నేను డైరుక్టర్నంటే వెంటనే చెక్కు రాసిస్తాడు ... అంతేసార్. మీరలా పాకవకండి. అదే నా ప్రజ్ఞ. వ్హైలిన్‌రోమ్ బి యే రోమన్

అన్నాడు రోముడు. అల్లాగ్గా నేనున్నూ అలా ఉాసరవెల్లిలా రంగు ఫిరాయించి ఇంటర్నేషనల్ క్లాసునించి దిగి వచ్చాను. రావడవేఁ గాక, "వీడు బ్రిలియంట్ మష్ఫురా డైరెక్షనుకి బెస్టురా" అనిపించేసుకున్నాను. ఇందుగురించి బొంబాయిలో ట్రైనింగయొచ్చాన్లెండి.

చిత్తం. ఈ సూత్రాలన్నీ ఇక్కడ చాలమంది పెద్దలు చెప్పగా విన్నానుగదండి. నిజవేఁ. క్లాసుపిక్చర్లకి డబ్బు రాకపోవడాని క్కారణం భేషుగ్గా బోధపడిందండి. మీ మాటా రైటే. ఏడుపుసీనులొస్తే క్లాసు డైరెక్టరు రెండు సైలంటు పాట్లలో గుండె బద్దలయేలా తీసవతల పారేస్తాడు. జనం ఏడ్చేడ్చి, రెండోమారిహ వెళ్ళరు. ఎందుకు బాబూ ఏడుపొస్తుందని. వెళ్ళాల్సిన అవసరఁవూ వుండదు. ఆ పిక్చరు చూసి నార్నెల్లదాకా కళ్ళముందాడుతునే వుంటుంది. మనసులో మెదుల్తునే వుంటుంది. ఇహ నెందుకూ డబ్బు దండగనిపిస్తుంది. అదే హిట్ డైరెక్టరయితే ఏడుపుగొట్టు సీన్లని ఏడిచినట్టు తీసి చక్కగా నవ్విస్తాడు. జనం నవ్వుతో ఏడ్చి ఇవతలకొస్తారు. మళ్ళీమళ్ళీ నవ్వుకుందికీ, సరదాగా ఏడిచిందికీ వస్తారు. చూసిందల్లా అరిటికాయక్రరులా మనసుకి పట్టుకోదు కాబట్టి, అందులో విషయం పట్టుగోవాలన్న పంతంతో కథను చెప్పగలగాలన్న సరదాతో జనం పదేసిమార్లుచూస్తారు.... నే చెప్పిందంతా రైటేనా? ఏవనుకున్నారుమరి. నేను ఏకసంతగ్రాహిని సార్. బ్రిలియంట్ ఫెలోని. ఐమీన్, కాను....

*                    *                    *

అఫ్‌కోర్స్. నే నెప్పుడూ మీ సలహాని క్వెశ్చన్ చెయ్యను, అంత అవివేకినా? మీరే ఏవిటి. ఏ ప్రొడ్యూసరేనా సరే. ఆర్టు డైరెక్షను, మ్యూజికు డైరెక్షను, డైరెక్షనల్ డైరెక్షను, డైలాగులదర్జీపని, దర్జీపని (ఎడిటింగు) సవుండు రికార్డింగు, మేకప్పు ఈ అడ్డమైన విద్యలున్నా

ధరోగా క్షుణ్ణంగా తెలుసుకునే వుంటాడు. లేపోతే పాతిక వేలు పెట్టుబడి పెడతాడా. ఏదో బద్ధకం కొద్దీ, పనితొందర కొద్దీ ఒక్కో డిపార్టుమెంటు కొకొక్కణ్ణి వేస్తాడు. అంతే తప్ప వారికి తెలీకనా. ఇవేవన్నా బ్రహ్మవిద్యలా. అయినా ఈ ఆర్టిస్టులూ టెక్నీషియనులూ స్వతంత్రం అంటూ రొద పెడతారు. వాళ్ళ మొహాలు. ఈ అన్నిటి మీద ప్రొడ్యూసరు అథారిటీ కాదంటారు. ఏం. పాపం ప్రొడ్యూసర్లు మటుకొప్పుకోటం లేదూ. అన్నిటిమీందా తమకన్న అథారిటీలు డిస్ట్రిబ్యూటర్లని ? ఏదో హీరో హీరోయిను విలన్‌జీల యాక్టింగన్నారు – అది వదిలెయ్యొచ్చు. వాటిమీద మహామహా ప్రొడ్యూసర్ డిస్ట్రిబ్యూటర్లే అథారిటీలు కావంటున్నపుడు ఈ డైరెక్టరు పొడిచేశాడా యేవిటి. అందికే నేను మొదణ్ణించీ అంటున్నాను. ప్రొడ్యూసరే డైరెక్టరు కావాలని, వీలైతే రైటరున్నూ అని. బొంబాయిలో ఈ డైరెక్టరుగాళ్ళ బెడద పళ్ళేక చాలమంది ప్రొడ్యూసర్లే అందుకు వడికట్టారు. ఏవుంది. నాలుగురోళ్ళు తిరిగేసరికి వాళ్ళూ ఏసు డైరెక్టర్లయ్యారు. ఇదేవన్నా బ్రహ్మవిద్యా. అంచేతే నేను చెప్పేదేవిటంటే మీరు నన్ను డైరెక్టరుగానేగాక ప్రొడ్యూసరుగా కూడా చేసుకోండి. ఆ డబ్బేదో ఇలా నా మొహాన పారేసి మీరు సుబ్భరంగా ఏ వూటీవో పోయి కాలుమీద కాలేసుకూర్చోండి. రాజేంద్రకిషనూ, ఆత్రేయా మనాడ్సు కోసం ఎలాగా అటొస్తారు గాబట్టి అక్కడే వాళ్ళచేత నెక్స్టేట్ పిక్చరు ట్రిబుల్ వర్షను సాంగులు రాయించెయ్యండి.

ప్లార్లు రెస్టుకోసం వస్తారు గాబట్టి ఆ పాటల్నక్కడే మంచి సీనరీలో పిక్చరైజు చేయించండి. వీలైతే రెండుమూడు లవుసీన్లు, ఓ కోయడాన్సు (ఊటీలో వుంటార్లెండి) లాగి పారేయించండి. తరవాత మనం పిక్చరు తియ్యకపోయినా వాట్ని విడిగా అమ్మేసుకోవచ్చు.

ఈలోపల్నే నిక్కడవలీలగా డబుల్ వర్షను లాగి పారేస్తాను. ఎలావుందయిడియా. బ్రిలియంటుగా లేదు గదూ. అదే కావలసింది. మీా ఆశీర్వచన బలం.

మరోహటి ఊటీలో మీాకు గ్రైడుగా కావాలంటే చక్కటి ఫామిలీ పిక్చరుకా్కవలసిన సినీచక్రపాణీసీయ సూత్రాలన్నీ ఓ బుక్కులో రాసిస్తాను. ఎవరికీ చూపెట్ట కండేం ! గుట్టుగా చదువుకు న్నాక పంపెయ్యండి. మన పిక్చర్లు హిట్లయితే, ఆనక 'సీక్రెట్ ఆఫవర్ సక్సెస్' అనే పేరుతో బుక్కులు రాసి పబ్లిషు చేదాం.

అసలీ చక్రపాణీసీయం సర్వకాలాలకూ సర్వదేశా లకూ వర్తించే మహా వ్యాకరణం అయినా, మహాగ్రంథా లన్నిటిలాగే దీనికీ కువ్యాఖ్యల, దుర్నిర్వచనాల బాధ పట్టింది.

కుటుంబంలో యావన్మందిన్నీ అనగా తల్లి, తండ్రి, కూతురూ, కోడలూ, కొడుకూ, అల్లుడూ, పెళ్ళీడుపిల్ల, దాని తమ్ములూ, ఆయింటి అవ్వ, ఇంటి నౌకరూ, వాడి నాయుడుబావా, అతనితాలూకు నారాయణమ్మ అందరూ కలసి సినిమాకొస్తారని గుర్తుంచుకొని అందుకు తగ్గ విధంగా సినిమా తీయవలెను అని ఒక సూత్రం. అయితే సూత్రా

ధారిటీలు, దానికి అనర్థకాలైన అర్థాలు తీశారు. తండ్రి క్కావలసింది కొంత, కొడుక్కు కావలసిన సెక్సప్పీలు, బామ్మక్కావలసిన హరికథ, కోడలికీ కూతురుకీ కావలసిన చీరెలు సారెలూ, నగలూ నాణ్యాలూ, పిల్లలక్కావలసిన ఆస్సెం, వయసువాడి క్కావలసిన రెండర్థాల మాటలూ, నగ్నసత్యాలూ,నాయుడుబావ నారాయణమ్మలకోసం జానపదప్పాటలూ, కోయడాన్సులూ అన్నీ సాధ్యమైనంత ఎక్కువ డోసుల్లో కలిపి ఒక్క పిక్చర్లోనే పెట్టేస్తున్నారు.

"వ్యాకరణసూత్రాలు టూకీగా ఉండి కొద్ది మాటల్లో గొప్ప అర్థాలు చెప్పే మాట నిజమే కాని మరీ ఇంతలేసి భావాలుండవు. కుటుంబంలో అంతా కలిసి చూసిందికి వీలుగా అసభ్యదృశ్యాలు జొరబడకుండా చూడమన్నారు తప్ప ఒక్కొక్కళ్ళకీ ఏవేం కావాలో అన్నీ రీళ్ళకొద్దీ తోసెయ్యమనలేదు" అంటూ యిటీవల కొందరు విమర్శమీద విమర్శచేస్తూ క్రిటీకాతాత్పర్యాలు అఘోరించారు. మనం వీళ్ళని ఖండఖండాలుగా ఖండించాలి. పై జెప్పిన జాబితా ప్రకారమే అన్నీ అర్థం చేసుకోవాలనిన్నీ, ఇపుడు జరుగుతున్న దదేననిన్నీ, పడుచువాడికి బాగున్నది తెరమీదున్నపుడు ఆడపడుచులు కళ్ళు మూసుకోవచ్చుననీ, రెండర్థాల డైలాగులకి రెండో అర్థం ఏమిటని పసిపిల్ల డడిగినపుడు 'వాడినోరూ చెవులూ మూసేయాలని ప్రేక్షకులు గ్రహించుకోవాలి.అంతేతప్ప ప్రొడ్యూసర్లు డైరెక్టర్లు కాదు.యిలా వీళ్ళని శాసిస్తే కళ మంటల మాడిపోతుంది!

మున్ముందు కావాలంటే, ఇందుకు యాంత్రికంగా సదుపాయాలు చేదాం. తండ్రి ముందుగా ఒక్కడూ వచ్చి సినిమా చూస్తాడు, తరవాత తన బలగాన్ని తీసుకెళ్తాడు. అతని కుర్చీదగ్గర కొన్ని మీటలుంటాయి. సినిమాలో అందరు చూసే ఘట్టాలు అందర్నీ చూడనిచ్చి ఆ పైన భార్య చూడతగనివి ఆవిడక్కనబడకుండా వినబడకుండాను, పిల్లలు చూడతగనివి వాళ్ళక్కనబడకుండా, వినబడకుండానూ, కోడలూ కూతురూ సిగ్గుపడే సందర్భాలు వాళ్ళకి కనబడకుండాను మీటలు నొక్కి ఏర్పాట్లుచేస్తాడు. అలాటిది హాలీవుడ్ వాళ్ళు కనిబెడతారు. కాపోతే మనవే ఏదో నాటు పద్ధతి కని బెడదాం. అంతే తప్ప మన పద్ధతులు మార్చుకుంటామా—కుటుంబం అంతా కలిసి చూస్తారనీ! అంతగా కావలిస్తే విడి విడిగా చూడమనండి.

